# సిటీలో ఏసీటీ ఫైబర్ నెట్ సేవలు

సాక్షి, విశాఖపట్నం: అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో అపరిమిత వేగవంతమైన ఫైబర్ నెట్‌ను విశాఖలోనూ అందుబాటులోకి తీసుకొచ్చామని అట్రియా కన్వెర్జెన్స్ టెక్నాలజీస్ (ఏసీటీ) గ్రూప్ సీఈవో బాలా మల్లాది చెప్పారు. నోవొటెల్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఏసీటీ ఫైబర్ నెట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైజాగ్ స్మార్ట్‌సిటీగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్ సేవలను ఎక్కువ మంది కోరుకుంటున్నారని చెప్పారు. అలాంటివారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని 40 ఎంబీపీఎస్ ప్లాన్‌ను ఏసీటీ అందుబాటులోకి తీసుకొచ్చిందని వివరించారు. అలాగే సామాన్య అవసరాలకు వీలుగా నెలకు రూ. 549కే 5 ఎంబీపీఎస్ వేగంతో ఇంటర్‌నెట్ సేవలు అందిస్తామని చెప్పారు. ఎండీ సుందరరాజు మాట్లాడుతూ మూడు నెలల్లో నగరమంతా పూర్తిస్థాయిలో సేవలందించడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఏసీటీ వాణిజ్య భాగస్వామి వి.జానకిరామరాజు పాల్గొన్నారు.




కార్యక్రమంలో పాల్గొన్న ఏసీటీ వాణిజ్య భాగస్వామి జానకిరామరాజు, సీఈవో బాల మల్లాది, ఎండీ సుందర్‌రాజు